క్లుప్తంగా

అక్రమ నిర్మాణాలు కూల్చివేత



అక్రమ నిర్మాణం తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని బుధాకలాన్ గ్రామ శివారు సర్వేనంబర్ 170లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చేపట్టిన అక్రమనిర్మాణాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో కడుతున్న కట్టడాన్నీ తహసీల్దార్ జ్యోత్స్న ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తొలగించారు. పునాది రాళ్లు, సిమెంట్ ఇటుకలను కూల్చి వేయించి అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల కబ్జాను సహించేది లేదన్నారు. అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నీటి సౌకర్యం కల్పించిన జీఎం

కాసిపేట: మండలంలోని దుబ్బగూడెంలో మందమర్రి జీఎం దేవేందర్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు నీటి సమస్యను పరిష్కరించి బోరుకు మోటార్ బిగించారు. ఆ గ్రామాన్ని శుక్రవారం జీఎం సందర్శించగా గ్రామస్తులు నీటి సమస్యతో పాటు పలు సమస్యలు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఒక్క రోజులోనే నీటి సమస్యను పరిష్కరించారు. సింగరేణి ఆధ్వర్యంలో శనివారం మోటార్ ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బురుగుపల్లి రమేష్, దుర్గం శ్రీనివాస్, బోగే రామకృష్ణ, నాగపురి శ్రీనివాస్, సాకరమన్ మహేందర్, ఎండీ రఫీ పాల్గొన్నారు.

బాల్కసుమన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

రామకృష్ణాపూర్: క్యాతనపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చిత్రపటానికి శనివారం బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎదురైన ఇబ్బందులను తొలగించి సరిపడా నిధులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా సమకూర్చటంలో సుమన్ చూపిన చొరవ కారణంగానే ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణపు పనులు పూర్తికావొచ్చాయని పేర్కొంటూ క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజరమేష్, సుదర్శన్‌గౌడ్, బడికల సంపత్, రామిడికుమార్, జాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆందోళన



వేమనపల్లి: మండలంలో లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలని రైతులు వేమనపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. మోటార్లు నడవడం లేదని, తరుచూ కాలిపోతున్నాయని, ఆర్థిక భారం పడుతుందని, పంటలకు నీటి తడులు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి లో ఓల్టేజీ సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో సబ్‌స్టేషన్ ముట్టడిస్తామన్నారు.



మందమర్రిరూరల్: ఏర్పాట్లు పరిశీలిస్తున్న పోలీసులు



దండేపల్లి: శ్రీరామ ఆలయ సింహద్వారానికి అలంకరణ..



బెల్లంపల్లి: ముస్తాబైన కోదండ రామాలయం



వేంపల్లిలో భక్తాంజనేయ సహిత శివకేశవ ఆలయంలో...

రారండోయ్ వేడుక చూద్దాం..!

- రాములోరి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

బెల్లంపల్లి/దండేపల్లి/భీమారం/జన్నారం/మందమర్రిరూరల్/తాండూర్/చెన్నూర్/వేమనపల్లి/కాసిపేట/భీమిని/మంచిర్యాలరూరల్(హాజీపూర్): శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆలయాల్లో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలకు రంగులు వేయించారు. విద్యుద్దీపాలతో అలంకరించారు. వేలాదిమంది భక్తులు హాజరై సీతారాముల కల్యాణ వేడుకలను కనులారా తిలకించేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. దండేపల్లి మండలంలో, మేదరిపేట గ్రామాల్లో ఏర్పాట్లు చేశారు. బెల్లంపల్లి, భీమారం, తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయాల్లో కల్యాణం నిర్వహించేందుకు రామాలయాలను ముస్తాబు చేశారు. చలువ పందిళ్లతో పాటు నీటి, భోజనం సదుపాయం కల్పించారు. శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్సై శ్వేత భీమారంలోని ఆలయాల్లో ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. మందమర్రి పంచముఖి హనుమాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణానికి ఎంవీటీసీ పక్కన గల మిథిల ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులు, మూడో జోన్‌లోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణానికి సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వేమనపల్లిలోని హన్మాన్ ఆలయం, నీల్వాయిలోని వేంకటేశ్వర శివాలయంలో, జన్నారంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయం, రేండ్లగూడలోని శ్రీ సీతారామాల యం, తిమ్మాపూర్ రామాలయాలు ముస్తాబయ్యాయి. చెన్నూర్‌లోని పంచముఖాంజనేయ, బడా హనుమాన్, చోట హనుమాన్, అయ్యప్పస్వామి, జగన్నాథాలయాల్లో ఏర్పాట్లు చేశారు.



ముస్తాబైన రేండ్లగూడ రామాలయం



భీమారం: ముస్తాబైన కోదండరామాలయం



మాదారం టౌన్ షిప్‌లోని కోదండరామాలయం

సుద్దాలకు ఘన చరిత్ర

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుద్దాల సీతారామచంద్రస్వామి ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. గ్రామానికి వచ్చిన ఓ మహాముని వాగు ఒడ్డున చింతచెట్టు కింద సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామి రాతి విగ్రహాలను బయటకు తీసినట్లు చరిత్ర చెబుతోంది. అక్కడే ఓ పందిరి వేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. చెన్నూర్‌కు చెందిన భక్తుడు ఆర్.కిష్టయ్యకు కలలో శ్రీరాముడు కనిపించి తనకు ఆలయం నిర్మించాలని చెప్పగా అతను గ్రామస్తుల సాయంతో డంగు సున్నంతో 1910లో ఆలయం నిర్మించారని పెద్దలు చెబుతుంటారు. ఆలయంలో సీతారామలక్ష్మణులు, ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అప్పుడు ఆయన వెలిగించిన అఖండ దీపం ఇప్పటికీ వెలుగుతూనే ఉంటుంది. ఆదివారం ఉదయం 11.15గంటలకు సీతారాముల కల్యాణ మహోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఏడు రోజులపాటు నాగవెల్లి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.



దండేపల్లి: పాలపారక తెస్తున్న భక్తులు

పాలపారక తెచ్చి.. పనులు ప్రారంభించి

జన్నారం/దండేపల్లి: శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కల్యాణానికి, కల్యాణ తంతులో భాగంగా మొదటిరోజు శనివారం పాలపారక కార్యక్రమాన్ని ఊరూరా ఘనంగా నిర్వహించారు. బ్యాండు మేళాలతో ఎడ్లబండ్లలో పాలపారక తీసుకొచ్చి ఆలయాల వద్ద వేసిన పందిళ్లపై వేసి పెళ్లి వేడుకలను ప్రారంభించారు. గ్రామ పెద్దలు, మహిళలు, హన్మాన్ దీక్షా స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాలపారకతో కలమడుగు గ్రామస్తులు



కాసిపేటలో ముస్తాబైన ఆలయం



సుద్దాలలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయం



చెన్నూర్: ముస్తాబైన పంచముఖాంజనేయ ఆలయం



వేమనపల్లి: నీల్వాయిలో సిద్ధమైన ఆలయం

సంక్షిప్త వార్తలు

రూ. 50 లక్షల పరిహారం చెల్లించాలి

చెన్నూర్: వేమనపల్లి మండలంలోని మంగెనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య(28) మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి, మృతుడి కుటుంబానికి రూ.50లక్షల పరిహారం చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆదివాసీ సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం, సీపీఎం నాయకులు మార్చురిలోని కన్నయ్య మృతదేహాన్ని శనివారం పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బాధిత కుటుంబానికి పరిహారంతో పాటు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి చందు, నాయకులు మధునయ్య, మహేశ్, సిడం సమ్మక్క, ఉమారాణి, శ్యామల, సాయి, అలం రమేశ్ పాల్గొన్నారు.

54మందికి కంటి ఆపరేషన్

పాతమంచిర్యాల: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 54మందికి ఉచితంగా రేకుర్తి కంటి ఆస్పత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ మంచిర్యాల శాఖ అధ్యక్షుడు బాలమోహన్ తెలిపారు. కంటి ఆపరేషన్ అనంతరం శనివారం రోగులు మంచిర్యాలకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజన్ సెక్రెటరీ సుగుణాకర్ రెడ్డి, రాకేష్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్‌పర్సన్ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ ఫెడరేషన్లకు నిధులు విడుదల చేయాలి

పాతమంచిర్యాల: బీసీ ఫెడరేషన్లకు నిధులు విడుదల చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు కర్రె లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, జిల్లా కార్యదర్శి భీంసేన్, నాయకులు రాజేశం, సతీష్, బర్ల రమేష్ పాల్గొన్నారు.

సామ్రాట్ అశోక చక్రవర్తి జయంతి

పాతమంచిర్యాల: గౌతమ బుద్ధుని ప్రవచనాలను విశ్వవ్యాప్తం చేసి, తన రాజ్యాన్ని బుద్ధుని అడుగు జాడల్లో నడిపించిన ఏకైక చక్రవర్తి సామ్రాట్ అశోక చక్రవర్తి అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పోచన్న, సామాజిక కార్యకర్త కొండయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం అశోక చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు.

అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆర్కే న్యూటెక్ గనిపై శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి గని, డిపార్టుమెంట్ వద్ద 24 గంటలు అంబులెన్సును అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రాగం రాజేందర్, నాయకులు గూడ శ్రీకాంత్, రాజేశం, శేఖర్, మోతా ఓదెలు, కుంట రాజు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

చెన్నూర్/శ్రీరాంపూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులపై ఉందని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ మండల అధ్యక్షులతో జై బాపు, జై భీమ్ సంవిధాన్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పకుండా ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంటు, రుణమాఫీ పథకాలు అమలు చేయడంతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టి బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఆ పార్టీ నస్పూర్ మండల ఇన్‌చార్జి రమేష్, నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ షర్మిల, నాయకులు ధర్ని మధు, సంపత్ రెడ్డి పాల్గొన్నారు. హాజీపూర్ మండలం వేంపల్లి, ముల్కల్ల, నాగారం, గఢ్‌పూర్, చిన్నగోపాల్‌పూర్, ర్యాలీ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. మాజీ ఎంపీటీసీ డేగ బాపు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హాజీపూర్‌లో నాయకుల నివాళులు



శ్రీరాంపూర్: నస్పూర్‌లో నివాళులు



ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌లో...



దండేపల్లి: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రవీణ్

జగ్జీవన్‌రామ్ జయంతి

సాక్షి నెట్‌వర్క్: స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, కార్యాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గుడిపేట పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ వెంకటరాములు, అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐలు, ఆర్ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొని ఘన నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో దుర్గం అశోక్, బియ్యాల సతీశ్‌రావు, అమిరిశెట్టి రాజ్‌కుమార్, మంత్రి రామయ్య, రాకేశ్ రెన్వా, రెడ్డిమల్ల అశోక్, వంశీ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, బెల్లంపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుడిపేట బెటాలియన్‌లో...



జైపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



బీజేపీ జిల్లా కార్యాలయంలో...



భీమారంలో...



నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



జన్నారంలో...



టీఎన్జీవోస్ కార్యాలయంలో...



తాండూర్‌లో...



చెన్నూర్‌లో...



కాసిపేటలో...



మందమర్రిలో...



కోటపల్లిలో...

అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు

- కలెక్టర్ కుమార్ దీపక్

కోటపల్లి: జిల్లాలో ప్రజల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని కోటపల్లి మండలం నక్కలపల్లి, బొప్పారం గ్రామాల్లో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అధికారులతో కలిసి శనివారం అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్‌దీపక్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కోటపల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.22లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కోటపల్లి నుంచి వేమనపల్లి వరకు రవాదారి నిర్మాణంతోపాటు కోటపల్లి మండల పరిధిలో రహదారుల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగు నీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాలలు అదనపు గదులు, మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. నక్కలపల్లి గ్రామానికి చెందిన ముల్కల్ల వెంకటికి చెందిన గొర్రెలు అడవికుక్కల దాడిలో మృతి చెందగా రూ.6లక్షల చెక్కులను అందజేశారు. బొప్పారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు మహేశ్‌తివారి, కత్రాల మల్లయ్య, పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఆధ్యాత్మికం

పంచలోహ విగ్రహాల అందజేత

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి వేంకటేశ్వర శివాలయానికి మాజీ జెడ్పీటీసీ సంతోష్‌కుమార్ రూ.42వేలతో సీతారామ కల్యాణాన్ని పురస్కరించుకొని పంచలోహ విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాబీర్ ఆలీ, నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం కర్ణమామిడి పునరావాస కాలనీలో శ్రీభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు కట్టా నరసింహశాస్త్రీ స్వామిజీ మిత్ర బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయోధ్య నుంచి తలంబ్రాలు

తాండూర్: మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ వేడుకలకు అయోధ్య నుంచి ముత్యాలు, పగడాలు, తలంబ్రాలు, పట్టువస్త్రాలను తెప్పించారు. మాజీ ఎంపీపీ శ్రీదేవి ఆధ్వర్యంలో వీటిని తీసుకొచ్చారు. ప్రజలు శనివారం వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.

24న పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రతిభ పరీక్ష

మంచిర్యాలఅర్బన్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్ట్ ప్రతిభ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రపాణి రాజావేణు తెలిపారు. ప్రస్తుతం 4, 5, 6తరగతులు చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ఉంటుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కమలనాథుల సంబురాలు

బెల్లంపల్లి: పార్లమెంట్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడాన్ని పురస్కరించుకొని శనివారం బెల్లంపల్లిలో బీజేపీ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబురాలు జరుపుకున్నారు. మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్, నాయకులు పాల్గొన్నారు.